www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | గురు వారం, 24 నవంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ పృధ్విరాజు | సంపుటి - 07, సంచిక-194 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak



## తప్పు చేయకుంటే ఎందుకీ అక్కసు

**అధికారులపై దుర్భాష లెందుకు**

**ఫిర్యాదులు వస్తే ఎవరినైనా విచారిస్తారు**

**మంత్రి మల్లారెడ్డి తీరుపై ఎమ్మెల్యే రఘునందన్ ఆక్షేపణ**

**హైదరాబాద్, నవంబర్ 23 (సమ సమాజం):** మంత్రి మల్లారెడ్డి ఐటి అధికారులపై అక్కసు వెళ్లగక్కడం దేనికి సంకేతమని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రశ్నించారు. తప్పు చేయకుంటే అధికారులను పని చేసుకోనివ్వాలని అన్నారు. బాధ్యతాయుతంగా ఉన్న మంత్రి మల్లారెడ్డి చట్టాన్ని గౌరవించాలని ఎమ్మెల్యే రఘునందనరావు సూచించారు. మంత్రి, ఆయనకు సంబంధించిన వారి నివాసాలు,

3లో

## కొత్త పార్లమెంట్ భవనానికి తుది మెరుగులు

**సమావేశాలు ఎక్కడ అన్నది స్పీకర్ నిర్ణయం**

**పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్**



**న్యూఢిల్లీ, నవంబర్ 23 (సమ సమాజం):** కొత్త పార్లమెంట్ భవనానికి తుది మెరుగులు దిద్దుతున్నామని, రాబోయే శీతాకాల సమావేశాలు అక్కడే నిర్వహించాలా లేక ప్రస్తుత భవనంలో నిర్వహించాలా అనేది లోక్‌సభ స్పీకర్ నిర్ణయిస్తారని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్ కిషోర్ తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 7న ప్రారంభమై డిసెంబర్ 29న ముగుస్తాయి. అయితే నవంబర్‌లోగా ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రభుత్వం

3లో

## కూసుకుంట్లకు మంత్రి ఎర్రబెల్లి అభినందనలు



గెలపించినందకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

**హైదరాబాద్, నవంబర్ 23 (సమ సమాజం):** మునుగోడు ఉపఎన్నికల్లో విజయం సాధించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఎమ్మెల్యే కూసుకుంట్ల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన విజయం కోసం కృషిచేసిన మంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

3లో

## రెండో రోజూ మంత్రి మల్లారెడ్డి నివాసాల్లో

# ఐటి సోదాలు

### కాలేజీలు, ఆస్పత్రి, బంధువుల ఇళ్లల్లో తనిఖీలు




- ఛాతీనొప్పితో మల్లారెడ్డి కొడుకు ఆస్పత్రిలో చేరిక
- తన కొడుకుని హింసించారని ఆరోపించిన మంత్రి
- విద్యాసంస్థలతో ప్రజాసేవ చేస్తున్నానని మల్లారెడ్డి వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 23 (సమ సమాజం):** కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి నివాసంలో ఐటీ సోదాలు రెండో రోజు కొనసాగాయి. పన్ను ఎగవేత ఫిర్యాదులు రావడంతో స్పందించిన ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తు న్నారు. మల్లారెడ్డి నివాసంతో పాటు ఆయన కొడుకులు మహేందర్ రెడ్డి, భద్రారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి, వియ్యంకుడు లక్ష్మా రెడ్డి, సోదరుడు గోపాల్ రెడ్డి నివాసాల్లోనూ అధికారులు బృందాలుగా ఏర్పడి సోదాలు చేస్తున్నారు. మల్లారెడ్డికి చెందిన పలు విద్యా సంస్థల్లోనూ అధికారుల తనిఖీ కొనసాగు తోంది. దాదాపు 400 మంది ఐటీ అధికార్లు 65 బృందాలుగా ఏర్పడి సోదాలు చేపట్టారు. మల్లారెడ్డి గత 10ఏండ్లుగా చెల్లించిన ఐటీ రిటర్న్స్ పై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటి వరకు జరిపిన సోదాల్లో రూ.4 కోట్ల నగదుతో పాటు పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నారు. గురువారం కూడా సోదాలు కొనసాగే సూచనలు ఉన్నాయి. ఐటీ దాడుల నేపథ్యంలో మల్లారెడ్డి ఇంటి వద్ద ఆయన అనుచరులు ఆందోళనకు దిగారు. దీంతో బయటకు వచ్చిన ఆయన.. అనుచరులను వెళ్లిపోవాలని కోరగా కార్యకర్తలు ఆందోళన విరమించి వెళ్లిపోయారు. మరోవైపు దాడులతో మంత్రి మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డికి బుధవారం తెల్లవారుజామున ఛాతీలో నొప్పి వచ్చింది. దీంతో మల్లారెడ్డి ఐటీ అధికారులకు విషయాన్ని వెల్లడించారు. ఐటీ రైడ్స్ కొనసాగుతుండగానే కుమారుడిని సూరారంలోని నారాయణ హృదయాలయకు మంత్రి మల్లారెడ్డి తరలించారు. ఆసుపత్రి వద్దకు టీఆర్ఎస్ శ్రేణులు భారీగా చేరుకున్నాయి. మంత్రి మల్లారెడ్డి ఆస్తులపై రెండో రోజు కూడా ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. ఇంజనీరింగ్, మెడికల్, ఫార్మసీ కాలేజీల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు. యూనివర్సిటీ, ఆస్పత్రి

3లో

## విదేశాలకు వెళ్లే వారి కోసం ఫేక్ సర్టిఫికెట్లు

**ముఠాను అరెస్ట్ చేసిన ఎస్‌వోటి పోలీసులు**

**హైదరాబాద్, నవంబర్ 23 (సమ సమాజం):** యూఎస్, యూకే అబ్రాడ్ కు వెళ్ళే గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ లేని వారికి ఫేక్ సర్టిఫికెట్ లను అందిస్తున్న ముఠాను ఎల్బీ నగర్ ఎస్ఓటి పోలీసులు చైతన్యపురిలో అరెస్ట్ చేశారు. దేశంలో పలు యూనివర్సిటీల ఫేక్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లను తయారు చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి నుండి ఉస్మానియా యూనివర్సిటీ, జెఎన్టీయూ, ఎన్జీ రంగా, ఆంధ్రా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ, గీతం యూనివర్సిటీ, గుల్బర్గా యూనివర్సిటీ ఇలా 12 యూనివర్సిటీలకు చెందిన ఫేక్ సర్టిఫికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. యాదాద్రి జిల్లా రామన్నపేటకు చెందిన మిర్యాల

3లో

## శబరిమలలో రాత్రి 11 వరకే దర్శనాలు



**పట్టనంతిట్ట, నవంబర్ 23 (సమ సమాజం):** శబరిమల అయ్యప్ప స్వామి ఆలయ సమయాలు మారాయి. భక్తుల రద్దీ పెరగడంతో అధికారులు దర్శనం

3లో

## నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ

**ఇడి ముందు విచారణకు హాజరైన అంజన్ కుమార్**



**న్యూఢిల్లీ, నవంబర్ 23 (సమ సమాజం):** నేషనల్ హెరాల్డ్ కేసులో సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్

3లో



## స్వగ్రామంలో ఫారెస్ట్ అధికారి అంత్యక్రియలు

**పాడెమోసిన మంత్రులు ఇంద్రకరణ్, పువ్వాడ**

**శ్రీనివాసరావు హంతకులను వదలబోమని వెల్లడి**

**ప్రభుత్వ పరంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ**

**హాజరైన అటవీశాఖ ఉన్నతాధికారులు, ఉద్యోగులు**

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 23 (సమ సమాజం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గుత్తికోయల దాడిలో మృతిచెందిన ఫారెస్టు రేంజ్ అధికారి శ్రీనివాసరావు పార్థివదేహానికి మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, పువ్వాడ అజయ్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా

3లో

## ఫారెస్ట్ అధికారి హత్యకేసు

**ఇద్దరు గుత్తికోయల అరెస్ట్: ఎస్పీ**

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 23 (సమ సమాజం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాస రావు హత్యకేసులో ఇద్దరు గుత్తికోయలను పోలీసులు అరెస్టు చేశారు. హత్యకు ఉపయోగించిన కత్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు మాత్రమే పాల్గొన్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. గుత్తికోయలు అధిక సంఖ్యలో ఉన్నారన్నది అవాస్తవమని

3లో

## రక్షణ కల్పిస్తేనే పోడు సర్వే

**అటవీ అధికారుల స్పష్టీకరణ**

**జగిత్యాల. నవంబర్ 23 (సమ సమాజం):** తమకు రక్షణ కల్పించేవరకు పోడు భూముల సర్వే చేయమని ఫారెస్ట్ ఆఫీసర్లు స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో మృతి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసరావుకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్లు కీలక వ్యాఖ్యలు చేశారు. ఫారెస్ట్ సిబ్బందికి రక్షణ

3లో



# తీహార్ జైలులో సత్యేంద్ర జైన్‌కు ఖరీదైన భోజనం

**న్యూఢిల్లీ, నవంబర్ 23 (సమ సమాజం):** ఢిల్లీ మంత్రి సత్యేంద్ర జైన్ కు సంబంధించిన మరొక వీడియో బయటికి వచ్చింది. కొన్ని రోజుల క్రితం సత్యేంద్ర జైన్ తన కాళ్లకు మసాజ్ చేయించుకుంటున్న వీడియోను రిలీజ్ చేసిన తీహార్ జైల్ అధికారులు తాజాగా ఆయన ఆహారం తీసుకుంటున్న మరో వీడియోను విడుదల చేశారు. జైల్లో సత్యేంద్రజైన్ 8 కిలోల బరువు పెరిగినట్లు తీహార్ జైలు అధికారులు తెలిపారు. అయితే జైల్లో సత్యేంద్ర జైన్ 28 కిలోల బరువు తగ్గినట్లు అతని లాయర్ చెప్పారు. సత్యేంద్రజైన్ లాయర్ వాదనలకు.. జైలు అధికారులు చెప్పిన దానికి పొంతన లేకపోవటంతో ఈ వీడియోపై మరోసారి వివాదం చెలరేగే అవకాశం ఉంది. ఈ వీడియోపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. సత్యేంద్రజైన్‌కు జైల్లో రాచమర్యాదలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. సత్యేంద్ర జైన్‌కు బయటి నుంచి ఆహారం తెచ్చిపెడుతున్నారని మండిపడుతున్నారు. ఈ వీడియోను బీజేపీ నేతలు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. తీహార్ జైలులో ఉన్న ఆప్‌కు చెందిన ఢిల్లీ మంత్రి సత్యేందర్ జైన్ మరో వీడియో బుధవారం ఉదయం వెలుగుచూసింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జైలులో ఉన్న ఆప్ మంత్రి విలాస లీలల వీడియోలను రోజుకొకటి విడుదల చేయడం సంచలనం రేపుతోంది.ఆప్‌కి చెందిన సత్యేందర్ జైన్ తీహార్ జైలులో మసాజ్ చేస్తున్న వీడియోను విడుదల చేసిన కొన్ని రోజుల తర్వాత జైన్ జైలు సెల్‌లో విలాసవంతమైన భోజనం చేస్తున్న వీడియోను బీజేపీ షేర్ చేసింది. మంత్రి జైన్ బయటి నుంచి వచ్చిన విలాసవంతమైన భోజనం చేస్తున్న వీడియోను బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా బుధవారం విడుదల చేశారు. రేపిస్టు ఖైదీతో మసాజ్ చేయించుకోవడమే కాకుండా రిసార్ట్ లో ఉన్నట్లు



- మరో వీడియో విడుదల చేసిన బిజెపి నేతలు

సత్యేంద్ర జైన్‌కు విలాసవంతమైన భోజనం అందించారని జైలు వీడియోను విడుదల చేస్తూ షెహజాద్ ట్వీట్ చేశారు. సలాడ్‌లు, రుచికరమైన, పోషక విలువలున్న భోజనంతోపాటు వాటర్ బాటిళ్లు కూడా జైన్ వద్ద ఉన్నట్లు వీడియోలో కనిపించాయి. తీహార్ జైలులో ఫ్రూట్-సలాడ్ డైట్‌ను కోరుతూ ఢిల్లీ మంత్రి సత్యేందర్ జైన్ చేసిన విజ్ఞప్తిపై రూస్ అవెన్యూ కోర్టు తీహార్ జైలు అధికారుల నుంచి స్పందన కోరిన ఒక రోజు తర్వాత ఈ వీడియో బయటపడింది. ఆమ్ ఆద్మీ పార్టీ మంత్రి సత్యేందర్ జైన్ తీహార్ జైలు గదిలో మసాజ్ చేయించుకుంటున్న పాత వీడియోను బీజేపీ శనివారం విడుదల చేయడం దుమారం రేపింది. జైన్‌కు వీఐపీ ట్రీట్‌మెంట్ ఇచ్చినందుకు తీహార్ జైలు సూపరింటెండెంట్ అజిత్ కుమార్‌ను సర్కారు సస్పెండ్ చేసింది.

# రక్షణ కల్పిస్తేనే పోడు సర్వే

### అటవీ అధికారుల స్పష్టీకరణ

(మొదటి పేజీ తరువాయి) కల్పించి ఆయుధాలు అందించే వరకు పోడు భూముల సర్వే చేయమని ధర్మపురి ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనాథ్ తెలిపారు. స్టాఫ్ లేరని దాడులు చేస్తే తమ కుటుంబాలకు దిక్కు ఎవరని డీఎఫ్ఓ వెంకటేశ్వర్లు నిలదీశారు. ఈ క్రమంలోనే కంటితడి పెట్టుకున్న పలువురు సిబ్బంది.. ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫారెస్ట్ అధికారి హత్యకేసు

(మొదటి పేజీ తరువాయి) చెప్పారు. శ్రీనివాసరావును హత్యచేసిన వారిని ఉపేక్షించేది లేదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కాగా, ఇలాంటి దాడులను సహించేది లేదని మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, ఇంద్రకరణ్ రెడ్డి స్పష్టం చేశారు. ఆయన దాడిచేసి హత్యచేసినవారిని వదిలిపెట్టమని చెప్పారు. ఈర్లపుడిలో జరిగిన శ్రీనివాసరావు అంత్యక్రియల్లో మంత్రులు పాల్గొన్నారు. అంతిమయాత్రలో పాడమోశారు. అంతకుముందు శ్రీనివాస రావు కుటుంబ సభ్యులకు మంత్రుల చేతులమీదుగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.2 లక్షల ఆర్థికసాయం అందజేశారు. శ్రీనివాసరావు అంత్యక్రియల్లో ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే రేగ కాంతరావు, సీఎంఓ అధికారులు స్మితా సబర్వాల్, ప్రియాంక వర్గీస్, అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతకుమారి, ఖమ్మం, భద్రాద్రి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## కూసుకుంట్లకు మంత్రి ఎర్రబెల్లి అభినందనలు



(మొదటి పేజీ తరువాయి)ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో పాటు ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి ఉన్నారు. 3న జరిగిన మునుగోడు ఉపఎన్నికలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బీజేపీ అభ్యర్థిపై ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. ప్రచారంలో భాగంగా మంత్రి ఎర్రబెల్లి.. చండూరు మున్సిపాలిటీలోని రెండు వార్డులకు ఇన్‌చార్జ్‌గా వ్యవహరించారు. ఇంటింటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.



## తప్పు చేయకుంటే ఎందుకీ అక్కసు

(మొదటి పేజీ తరువాయి) కార్యాలయాలపై ఐటీ దాడులపై స్పందించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐటీ అధికారులకు ఫిర్యాదు వచ్చినప్పుడు ఎవరి ఇంటిపై అయినా సోదాలు చేసే అధికారం ఉంటుందన్నారు. సంస్థలు చట్టప్రకారం నడుపుతున్నప్పుడు, తప్పు చేయనప్పుడు సెల్ ఫోన్ డస్ట్ బిన్‌లో దాచిపెట్టుకోవాల్సిన అవసరం ఏమొచ్చిందో మంత్రి సమాధానం చెప్పాలన్నారు. చట్టం దృష్టిలో తప్పు చేసిన వ్యక్తి శిక్షణను అనుభవించాలని, చట్టాన్ని ఎదుర్కోవాలని అన్నారు. నోటీసులు ఇవ్వగానే గుండెనొప్పులు వస్తున్నాయా? అని రఘునందన్‌రావు ప్రశ్నించారు. మంత్రి మల్లారెడ్డికి సన్నిహితంగా ఉన్నవారే ఐటీ అధికారులకు సమాచారం ఇచ్చి ఉంటారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికారం అండతో అక్రమంగా సంపాదించుకున్నవారిపైనే దాడులు జరుగుతాయన్నారు. మంత్రి మల్లారెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కేసీఆర్ పాలన ఉందని ఎమ్మెల్యే రఘునందన్‌రావు విమర్శించారు. ఐటీ దాడులపై మంత్రి మల్లారెడ్డి వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఖండించారు. ఈ అంశానికి రాజకీయ కోణాన్ని ఆపాదించడం సరికాదని అన్నారు. కక్ష సాధింపులో భాగంగానే ఐటీ దాడులు చేస్తున్నారని మల్లారెడ్డి చెప్పడం సరికాదన్న ఆయన.. సాక్ష్యాల ఆధారంగానే అధికారులు విచారణ జరుపుతారని అన్నారు. కొడుకును కొట్టారంటూ మల్లారెడ్డి ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. మల్లారెడ్డి ఫోన్లు దాచిపెట్టుకున్నారంటేనే ఏదో జరిగిందని అర్థమవుతోందని రఘునందన్ అభిప్రాయపడ్డారు. ఐటీ అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్తే సరిపోతుందని అన్నారు. మల్లారెడ్డి తప్పు చేయనప్పుడు విచారణకు ఎందుకు భయపడుతున్నారని రఘునందన్ ప్రశ్నించారు. చట్టం ముందు అందరూ సమాన మేనని, అధికారం అడ్డుపెట్టుకుని తప్పు చేసిన వారే భయపడతారని అన్నారు.

## విదేశాలకు వెళ్లే వారి కోసం ఫేక్ సర్టిఫికెట్లు

(మొదటి పేజీ తరువాయి) ఆనంద్ కుమార్ వెబ్ డిజైనింగ్ నేర్చుకొని చింతలకుంట శక్తి నగర్ లో నివాసం ఉంటూ ఫ్లెక్స్ డిజైనర్ గా పనిచేస్తున్నాడు. మలక్ పేటకు చెందిన మల్లెపాక హేమంత్ ల సహకారంతో ఫేక్ సర్టిఫికెట్ తయారు చేసి విక్రయిస్తున్నారు. ఒక్కో సర్టిఫికెట్ కు రూ.50 నుండి 60 వేలు తీసుకుంటున్నట్లు సీపీ మహేశ్ భగవత్ తెలిపారు. కేసు ఇంకా విచారణలోఉందని... మరొకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. గతంలో ఇలా ఫేక్ సర్టిఫికెట్ తయారు చేసిన వారిపై పీడీ యాక్ట్ లు కూడా నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

## కొత్త పార్లమెంట్ భవనానికి తుది మెరుగులు

(మొదటి పేజీ తరువాయి) చెబుతోంది. ఈ సందర్భంగా మంత్రి కిషోర్ పార్లమెంటు సమావేశాలపై స్పందించారు. ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని, వీలైనంత త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలను కొత్త భవనంలో నిర్వహించాలా లేక పాత భవనంలో నిర్వహించాలా అనేది స్పీకర్ నిర్ణయిస్తారని కిషోర్ వెల్లడించారు. 2020 డిసెంబర్‌లో ఆధునిక సౌకర్యాలతో కూడిన కొత్త పార్లమెంట్ భవనానికి ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన చేశారు. టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ భవనాన్ని నిర్మిస్తోంది. కొత్త భవనంలో భారతదేశం ప్రజాస్వామ్య వారసత్వాన్ని ప్రదర్శించడానికి ఒక గొప్ప రాజ్యాంగ మందిరం, పార్లమెంటు సభ్యుల కోసం లాంజ్, ఒక లైబ్రరీ, బహుళ కమిటీ గదులు, భోజన ప్రాంతాలు, విస్తారమైన పార్కింగ్ స్థలం కూడా ఈ భవనంలో ఉండనున్నట్లు తెలుస్తోంది. సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద, ప్రభుత్వం కొత్త ప్రధానమంత్రి కార్యాలయం, క్యాబినెట్ సెక్రటేరియట్, ఇండియా హౌస్, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్‌లను కలిగి ఉండే ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌ను కూడా నిర్మిస్తోంది.

# రాముని పేరుచెప్పి బిజెపి రౌడీయిజం

(రెండవ పేజీ తరువాయి)బయటకు వచ్చింది. ఆయనను విచారణకు రమ్మంటే పారిపోయాడు. కోర్టుల్లో పిటిషన్లు వేసి విచారణకు రాకుండా అడ్డుకుంటున్నారని కవిత పేర్కొన్నారు. బండి సంజయ్ నిన్న అయితే ఏడ్వనే ఏడ్సిండు. మా నాయకులంతా మంచోళ్లు.. కానీ కోర్టుకు పోతా అని చెప్తుండు. బీఎల్ సంతోష్‌ను అరెస్టు చేయొద్దని కోర్టుకు వెళ్లిండు. విచారణకు రమ్మని కోర్టు చెబితే.. కూడా రావట్లేదు. మన మంత్రులు ఐటీ, ఈడీ, సీబీఐ ఎవరూ పిలిచిన వెళ్తున్నారు. మనకు ఏం భయలేదు. వాళ్లు ఎందుకు భయపడుతు న్నారు. ఎందుకు రావట్లేదు. రాజకీయంగా గట్టిగా ఉన్న పార్టీని, ఎదిగి వచ్చిన నాయకులను గద్దల మాదిరి వచ్చి ఎత్తుకుపోవాలనే ఆలోచన వారిది. రాముని పేరు చెప్పి రౌడీయిజం చేస్తున్నారు బీజేపీ నాయకులు. వారికి అంతకు మించి వేరే ఆలోచన లేదు. ఈడీ దాడులకు భయపడం అని కవిత తేల్చిచెప్పారు.

# రెండోరోజూ మంత్రి మల్లారెడ్డి నివాసాల్లో ఐటి సోదాలు




(మొదటి పేజీ తరువాయి) ఇతర వ్యాపార సంస్థలపై సైతం తనిఖీలు నిర్వహిస్తున్నారు. 10 రోజుల ముందు నుంచే తనిఖీలకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. దాడుల విషయాన్ని ఐటీ శాఖ గోప్యంగా ఉంచింది. రాజకీయ కక్షతోనే బీజేపీ తనతో పాటు తన బంధువులపై ఐటీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారని మంత్రి మల్లారెడ్డి ఆరోపించారు. అస్వస్థతకు గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కొడుకు మహేందర్ రెడ్డిని పరామర్శించేందుకు నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు వెళ్లారు. ఐటీ అధికారులు ఆయనతో పాటు అక్కడకు వెళ్లారు. ఐటీ రైడ్స్ పేరుతో ఇన్ కం ట్యాక్స్ అధికారులు వేధించడం, సీఆర్పీఎఫ్ అధికారులు కొట్టడంతోనే తన కొడుకు ఆసుపత్రి పాలయ్యాడని మల్లారెడ్డి ఆరోపించారు. కాలేజీలు పెట్టి సేవ చేస్తున్నామే తప్ప ఎలాంటి దొంగ వ్యాపారాలు, క్యాసినోలు నడపట్లేదని స్పష్టం చేశారు. ఉద్దేశపూర్వకంగా ఐటీ దాడులు చేస్తున్నారన్న మల్లారెడ్డి.. 200 మంది అధికారులను పంపి భయపెడతారా అని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే మల్లారెడ్డి పెద్ద కొడుకు మహేందర్ రెడ్డికి ఛాతీ నొప్పి రావడంతో ఆయనను నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం అక్కడే చికిత్స కొనసాగిస్తున్నారు. ఐటీ అధికారులు నా కొడుకును కొట్టినట్టున్నారు. నా పెద్ద కొడుకు మహేందర్ రెడ్డి పరిస్థితి సీరియస్‌గా ఉంది. ఆస్పత్రిలో నా కొడుకును చూడనివ్వడం లేదు. మహేందర్ రెడ్డిని ఐటీ అధికారులు రాత్రంతా ఇబ్బంది పెట్టినట్టు ఉన్నారు. మేము ఎవరిని దగా మోసం చేయడం లేదు. మేం ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్నాం. స్మగ్లింగో, క్యాసినోనో ఆడటం లేదు. బీజేపీ దుర్మార్గ పాలన చేస్తోందని అంటూ మంత్రి మల్లారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు

# స్వగ్రామంలో ఫారెస్ట్ అధికారి అంత్యక్రియలు



(మొదటి పేజీ తరువాయి) ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వాధికారులపై దాడులను ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని స్పష్టం చేశారు. శ్రీనివాసరావుపై దాడికి పాల్పడి హత్యచేసిన వారిని తప్పక శిక్షిస్తామని చెప్పారు. ప్రభుత్వం ఈ ఘటనను చాలా సీరియస్‌గా తీసుకుంద న్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం, ఇతర బెనిఫిట్స్ కల్పిస్తూ జీవో విడుదల చేసిందన్నారు. ఇక్కడి గిరిజనులతో సమస్య లేదని, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన గుత్తికోయలు అడవులను విచక్షణా రహితంగా నరికివేస్తు న్నారని చెప్పారు. అడవులను నరికినట్లు తమ అధికారులను కూడా నర్మతం, దాడులు చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు అంత్యక్రియలను ఖమ్మం జిల్లా ఈర్లపుడిలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వంచారు. మంత్రులు పువ్వాడ అజయ్, ఇంద్రకరణ్ రెడ్డి.. శ్రీనివాసరావు పాడెపట్టి ముందు నడిచారు. మంత్రుల వెంట రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే రెగా కాంతారావు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, సీఎం కార్యదర్శి స్మితా సబర్వాల్, సీఎం ఓఎస్డి ప్రియాంక వర్గీస్, అటవీ శాఖ స్పెషల్ సీఎస్ శాంతికుమారి, పీసీసీఎఫ్ దొబ్రియల్ తదితరులు ఉన్నారు. ప్లాంటేషన్‌లో పశువులను మేపొద్దన్నడని గొత్తికోయలు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌పై వేట కొడవలితో దాడి చేయగా, తీవ్రంగా గాయపడిన ఆయన ఖమ్మం హాస్పిటల్÷–లో చికిత్స పొందుతూ చనిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు శివారులోని ఎర్రబోడులో ఈ ఘటన జరిగింది. అప్పటికే స్పృహ కోల్పోయిన రేంజర్‌ను కారులో చంద్రుగొండ పీహెచ్‌సీకి తరలించారు. బీపీ డౌనై, పల్స్ పడిపోయినట్టు గుర్తించిన డాక్టర్లు మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రేంజర్ చనిపోయారు. శ్రీనివాసరావుకు భార్య భాగ్యలక్ష్మి, కొడుకు, కూతురు ఉన్నారు. దాడి విషయం తెలియగానే వారు ఖమ్మంలోని కిమ్స్ ఆస్పత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. రేంజర్ శ్రీనివాసరావు సొంతూరు ఈర్లపూడిలో ఆయన అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో బుధవారం నిర్వహించారు. కాగా, దాడి చేసిన ఇద్దరు గొత్తికోయలు తండ్రీకొడుకులని తెలిసింది. రాత్రి భద్రాద్రి జిల్లా కొత్తగూడెం ఎస్పీ డాక్టర్ వినీత్ పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## శబరిమలలో రాత్రి 11 వరకే దర్శనాలు

(మొదటి పేజీ తరువాయి) వేళలలో మార్పులు చేశారు.ఇప్పటివరకు ఉదయం 3 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సాయంత్రం 4 నుంచి అర్ధరాత్రి వరకు అయ్యప్ప దర్శనం కల్పిస్తున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో పాటు కరోనా ఆంక్షలు లేకపోవడంతో రెండో భాగంలో దర్శన సమయాన్ని మార్చారు. ఇక నుంచి మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 11 గంటల వరకే స్వామి వారి దర్శనం కల్పించను న్నట్టు ఆలయ అధికారులు తెలిపారు. ఈ నెల 16న శబరిమల ఆలయం తెరవగా.. సోమవారం వరకు 3 లక్షల మంది భక్తులు దర్శనానికి వచ్చినట్టు చెప్పారు. సోమవారం ఒక్కరోజే 70 వేల మంది భక్తులు వచ్చారని పేర్కొన్నారు. దర్శన సమయాల మేరకు భక్తులు నడుచుకోవాలని కోరారు.

# నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ

(మొదటి పేజీ తరువాయి) కుమార్ అంజన్ కుమార్ యాదవ్ ఇవాళ ఈడీ ముందుకు హాజరయ్యారు. యంగ్ ఇండియా లిమిటెడ్ కు ఇచ్చిన విరాళాలపై అంజన్ కుమార్ స్టేట్ మెంట్ ను ఈడీ అధికారులు రికార్డ్ చేయనున్నారు. పీఎంఎల్ఏ చట్టం సెక్షన్ 50 ఏ ప్రకారం ఆయనను ఈడీ ప్రశ్నించనున్నట్టు తెలుస్తోంది. గత నెల 3వ తేదీనే అంజన్ కుమార్ యాదవ్ విచారణకు రావాల్సి ఉండగా.... అనారోగ్యం కారణంగా ఆయన హాజరు కాలేదు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఇప్పటికే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు ఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాలు పలువురు తెలంగాణ కాంగ్రెస్ నేతలను సైతం ఈడీ అధికారులు ప్రశ్నించారు. మనీ లాండరింగ్ నేపథ్యంలో ఈడీ ఈ కేసుపై దర్యాప్తు చేపట్టింది. జూన్‌లో వరుసగా మూడు రోజుల పాటు దేశ రాజధానిలో జరిగిన విచారణకు సోనియా హాజరయ్యారు. వాటన్నింటికీ ఆమె సంతృప్తికరమైన వివరణలు ఇచ్చారని అప్పట్లో ఏఐసీసీ వర్గాలు వెల్లడించాయి. అప్పట్లో 70కి పైగా ప్రశ్నలను ఈడీ అధికారులు సంధించారని, వాటన్నింటికీ ఆమె సరైన సమాధానం ఇచ్చారని స్పష్టం చేశాయి.

# డిసెంబర్5న రాజకీయపార్టీలతో మోడీ భేటీ



### జి-20 దేశాల సదస్సు నిర్వహణపై సమాలోచనలు

### సమావేశంలో పాల్గొనాలని చంద్రబాబుకు ఆహ్వానం

**అమరావతి,నవంబర్23(సమ సమాజం):** డిసెంబర్ 5న రాష్ట్రపతి భవన్‌లో సాయంత్రం 5 గంటలకు ప్రధాని మఓడీ అధ్యక్షతన రాజకీయపార్టీల అధినేతల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి దేశంలోని రాజకీయపార్టీల నేతలకు లేఖలు అందాయి. ఇందులో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబుకు కూడా కేంద్రం నుంచి పిలుపు వచ్చింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగే దేశంలోని రాజకీయ పార్టీల అధ్యక్షుల సమావేశానికి హాజరుకావాల్సిందిగా కేంద్రం కోరింది. డిసెంబర్ 1, 2022 నుంచి నవంబర్ 30, 2023 వరకు జీ-20 దేశాల కూటమికి భారతదేశం అధ్యక్షత వహించనుంది. భారత్‌లో నిర్వహించే జీ -20 భాగస్వామ్య దేశాల సమావేశాలపై రాజకీయ పార్టీల అధ్యక్షులతో ప్రధాని మోడీ చర్చించి.. సలహాలు తీసుకోనున్నారు. ఈ సమావేశానికి హాజరుకావాల్సిందిగా పార్లమెంటరీ వ్యవహారాల శాఖమంత్రి ప్రహ్లాద్ జోషి. చంద్రబాబుకు ఆహ్వానం పంపారు. అలాగే సమావేశ ప్రాధాన్యతను కూడా టీడీపీ అధినేతకు ప్రహ్లాద్ జోషి ఫోన్‌లో వివరించి హాజరు కావాల్సిందిగా కోరారు. కేంద్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు మరొకసారి టీడీపీ అధినేత చంద్రబాబు డిసెంబర్ 5న ఢిల్లీకి వెళ్లనున్నారు. మోడీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి హాజరు కానున్నారు. ఇటీవల జరిగిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సమావేశానికి కూడా చంద్రబాబును కేంద్రం ఆహ్వానించింది. ఆ సమావేశంలో ప్రధాని మోడీ.. చంద్రబాబుతో ఐదు నిమిషాల పాటు ప్రత్యేకంగా చర్చించారు. 2019 ఎన్నికల తర్వాత వీరిద్దరూ కలవడంపై పొలిటికల్‌గా ఆసక్తి రేపింది. ఏయే అంశాలపై చర్చించుకున్నారన్నది దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ప్రధాని సమావేశానికి చంద్రబాబు హాజరు కానుండటంతో ఈ అంశం ఉత్కంఠ రేపుతోంది.

## ఎమ్మెల్యే రేఖా నాయక్ వేధింపులు

### టీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన పెంబి ఎంపిపి బూక్యా కవిత

**ఆసిఫాబాద్,నవంబర్23(సమ సమాజం):** జిల్లాలో టీఆర్ఎస్‌కు షాక్ తగిలింది. పెంబి ఎంపీపీ బుక్యా కవితా గోవింద్ టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే రేఖానాయక్ వేధింపులు భరించలేకనే తాను రాజీనామా చేస్తున్నట్లు ఓఖఖ కవిత తెలిపారు. గత ఏడాది నుంచి అవమానాలు, హేళనలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎన్నోసార్లు తమపై కేసులు పెట్టారని.. జైలుకు పంపించారని ఎంపిపి భర్త ఆరోపించారు. గత కొన్నాళ్లుగా ఎమ్మెల్యే రేఖానాయక్‌తో ఎంపీపీకి విభేదాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఎమ్మెల్యే తీరు నచ్చకపోవడంతో కవిత గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. అటు ఎమ్మెల్యే రేఖానాయక్ తీరుతో ఖానాపూర్ నియోజకవర్గంలో టీఆర్ఎస్ ఖాళీ అవుతోందని కవితా గోవింద్ వెల్లడించారు. కొన్నాళ్ల క్రితం జెడ్పీటీసీ జానకి కూడా టీఆర్ఎస్‌కు రాజీనామా చేసి.. బీజేపీలో చేరారు. టీఆర్ఎస్?కు రాజీనామా చేసిన ఎంపీపీ కవితా గోవింద్.. బీజేపీలో చేరుతానని ప్రకటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ త్వరలో ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర మొదలు పెట్టనున్నారు. భైంసా నుంచి ఈ యాత్ర ప్రారంభం కానుంది. ఈ క్రమంలో బండి సంజయ్ సమక్షంలో ఎంపీపీ కవితా గోవింద్ కాషాయ కండువా కప్పుకోనున్నారు.

## మంత్రి మల్లారెడ్డి బంధువు ప్రవీణ్ రెడ్డి డిశ్చార్జ్

### ఆస్పత్రి వద్ద భారీగా పోలీసుల మొహరింపు

**హైదరాబాద్,నవంబర్23(సమ సమాజం):** మంత్రి మల్లారెడ్డి ఐటీ అధికారులు సోదాల అంశంలో కొత్త కొత్త ట్విస్టులు బయటికొస్తున్నాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మంత్రి మల్లారెడ్డి బంధువు ప్రవీణ్ రెడ్డి డిశ్చార్జ్ అయ్యారు. ఆస్పత్రిలో ప్రవీణ్ రెడ్డితో పాటు మంత్రి మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డికి ట్రీట్ మెంట్ అవసరం లేదని నిర్ధారణకు వచ్చిన ఐటీశాఖ అధికారులు... ప్రవీణ్ రెడ్డిని డిశ్చార్జ్ చేశారని తెలుస్తోంది. మరోవైపు.. ఇప్పటివరకు మంత్రి మల్లారెడ్డి కుమారుడు మహేందర్ రెడ్డి ఆరోగ్యంపై మల్లారెడ్డి ఆస్పత్రి వర్గాలు బులెటిన్ విడుదల చేయలేదు. 12 గంటలు గడిచినా అధికారికంగా హెల్త్ బులిటిన్ విడుదల చేయలేదు. ఇటు ప్రవీణ్ రెడ్డి సమాచారం కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం ఆస్పత్రి వద్ద సెక్యూరిటీ సిబ్బంది పెద్ద సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆస్పత్రి బయట మాత్రం సీఆర్‌పీఎఫ్ బలగాలు ఉన్నాయి. ఇంకోవైపు మల్లారెడ్డి ఆస్పత్రిలోనూ ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. ఇంతకుముందు.. మంత్రి మల్లారెడ్డి ఇంట్లో పని మనిషికి ఫిట్స్ రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం మల్లారెడ్డి నివాసం వద్ద టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. మరోవైపు ఎలాంటి ఉద్రిక్తత తలెత్తకుండా పోలీసులు బందోబస్తులో ఉన్నారు.

## పోడు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

### అటవీ అధికారిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

### తెలంగాణలో రక్తం పారిస్తున్న సిఎం కెసిఆర్

### బహిరంగ లేఖలో విమర్శలు గుప్పించిన రేవంత్



హైదరాబాద్,నవంబర్23(సమ సమాజం): పోడు సమస్యల పరిష్కారంలో టీఆర్ఎస్ సర్కార్ 4లో

# పోడు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ఫెయిల్

(మూడోవ పేజి తరువాయి)

అయ్యిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం చేతగాని తనం వల్లే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. శ్రీనివాసరావు హత్య ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో పచ్చని భూముల్లో కేసీఆర్ నెత్తురు పారిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. ఎనిమిదేళ్లగా పోడు సమస్యలు పరిష్కరించకుండా..కేసీఆర్ తాత్సారం చేస్తున్నారని తెలిపారు. ఓ వైపు భూములకు పట్టాలిస్తామంటూనే.. ఫారెస్ట్ అధికారుల్ని గిరిజనులపైకి సర్కార్ ఉసిగొల్పుతోందని ధ్వజమెత్తారు. సీఎం చేతగాని తనం వల్లే అటవీ శాఖ అధికారులు, పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనుల మధ్య నిత్యం చిచ్చు రేగుతోందన్నారు.పోడు భూములకు పట్టాలిచ్చే కార్యాచరణను వెంటనే ప్రకటించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ లోపు పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజనులు, ఆదివాసీల జోలికి వెళ్లకుండా అధికారులకు అదేశాలివ్వాలన్నారు. విధులు నిర్వహిస్తున్న అధికారులకు భద్రత కల్పించాలన్నారు. అటవీ అధికారుల డిమాండ్లను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వెంటనే పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పోడు భూములకు పట్టాలిచ్చే కార్యాచరణను వెంటనే ప్రకటించాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ లోపు పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజనులు, ఆదివాసీల జోలికి వెళ్లకుండా అధికారులకు అదేశాలు ఇవ్వాలన్నారు. విధులు నిర్వహిస్తున్న అధికారులకు భద్రత కల్పించాలన్నారు. అటవీశాఖ అధికారుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. వెంటనే పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి మార్గదర్శకాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

## ఎమ్మెల్యేల కేసులో ఎసిబి కోర్టులో ముగిసిన వాదనలు

### కస్టడీ పిటిషన్‌పై నేడు తీర్పు

హైదరాబాద్,నవంబర్23(సమ సమాజం): ఎమ్మెల్యేల కొనుగోలు కేసు నిందితులు రామచంద్ర భారతి, కోరె నందుకుమార్, సింహయాజిల కస్టడీ పిటిషన్ పై ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. నిందితుల్ని వారం రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. గురువారం కస్టడీ పిటిషన్ పై ఏసీబీ కోర్టు తీర్పు ప్రకటించనుంది. ఇక అంతకుముందు ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సిట్ దర్యాప్తును నిలిపివేస్తూ మధ్యంతర స్టే ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ముగ్గురు నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. రామచంద్రభారతి, కోరె నందు కుమార్, డీపీఎస్‌కేవీఎన్ సింహయాజి సంయుక్తంగా మంగళవారం అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. నిందితులు జైల్లో ఉన్నందున సంతకాలు చేయకుండా వారి తరఫున లాయర్ కృష్ణ ఈ అనుబంధ పిటిషన్ వేశారు. ఈ నెల 9న ప్రభుత్వం సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ నేతృత్వంలో ఏడుగురితో ఏర్పాటు చేసిన సిట్‌పై స్టే ఉత్తర్వులు జారీ చేయాలని నిందితులు తమ పిటిషన్‌లో కోరారు.ఇదిలావుంటే మొయినాబాద్ ఫాంహౌస్ కేసులో ప్రధాన నిందితుడు రామచంద్రభారతిపై మరో కేసు నమోదైంది. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో రామచంద్రభారతిపై సిట్ ఆఫీసర్ ఏసీపీ గంగాధర్ ఫిర్యాదు చేశారు. విచారణ సమయంలో ఆయన వద్ద దొరికిన ఐఫోన్, ల్యాప్ టాప్?లో నకిలీ పాస్ పోర్టులు ఉన్నాయంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. భరత్ కుమార్ శర్మ పేరుపై ఉన్న పాస్ పోర్టును పోలీసులకు అందించారు. అందులో కర్ణాటకలోని పుత్తూరు అడ్రస్ ఉన్నట్లు గుర్తించారు. రామచంద్రభారతి మూడు చొప్పున ఫేక్ ఆధార్ కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్‌లను తయారు చేయించుకొని పెట్టుకున్నాడని అంతకుముందు.. ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే రామచంద్రభారతిపై పలు సెక్షన్ల కింద బంజారాహిల్స్ పీఎస్?లో కేసులు నమోదయ్యాయి.






## సిబిఐ అధికారి పాత్రలో ప్రియమణి

'పరుత్తివీరన్' చిత్రం ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న హీరోయిన్ ప్రియమణి . పదేళ్ల తర్వాత మళ్లీ 'డీఆర్ 56' అనే తమిళ చిత్రంలో నటించింది. హరహర పిక్చర్స్ బ్యానరుపై నిర్మించగా తమిళ, తెలుగు, మలయాళ భాషల్లో ఏకకాలంలో రిలీజ్ చేయనున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాణం చేపట్టిన ప్రవీణ్ రెడ్డి హీరోగా నటించారు. రాజేష్ ఆనంద్ లీలా దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆడియో రిలీజ్ తాజాగా జరిగింది. ఈ సందర్భంగా ప్రియమణి మాట్లాడుతూ.. 'చారులత' సినిమా తర్వాత నేను తమిళంలో నటించే చిత్రం ఇదే. ఈ స్టోరీని దర్శకుడు చెప్పగానే ఆశ్చర్యపోయాను. ఇది నిజంగా జరిగిన, జరుగుతున్న వాస్తవ సంఘటన. సమాజంలో ఈ విధంగా కూడా జరుగుతుందా? అని ఆశ్చర్యపోయాను. పైగాఈ చిత్రంలో నేను నటించడానికి రెండు ప్రధాన కారణాలున్నాయి. వాటిలో ఈ చిత్రంలో సీబీఐ అధికారి పాత్రలో నటిస్తున్నాను. రెండో కీలకమైన పాత్ర ఒక శు నకానిది. అందుకే ఇందులో నటించేందుకు ఒప్పుకున్నాను' అని అన్నారు. నిర్మాత ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఈ సినిమాలో ప్రియమణి నటించేందుకు అంగీకరించడంతో చాలా సంతోషం వేసింది. అందుకే నేనే స్వయంగా తెరకెక్కించాలన్న నిర్ణయం తీసుకున్నా. మన జీవితంలో జరిగే పలు సంఘటలన సమూహారమే ఈ చిత్ర కథ' అని తెలిపారు. దర్శకుడు రాజేష్ ఆనంద్ లీలా మాట్లాడుతూ.. 'ఇది ఒక యూనివర్సల్ స్జబెక్ట్. తమిళ, తెలుగు భాషల్లో ఒకేసారి సీన్లు చిత్రీకరించినప్పటికీ వేర్వేరుగా షూట్ చేశాం' అని తెలిపారు.

## రీ రిలీజ్ కానున్న రజనీకాంత్ బాబా చిత్రం




రజినీకాంత్ లాంటి స్టార్ నుండి సినిమా వస్తోందంటే అభిమానుల ఆనందాన్ని అంచనా వేయలేం. అలాంటి ఫ్యాన్స్‌కు ఓ గుడ్ న్యూస్. వచ్చే నెలలో ఆయన నటించిన సినిమా ఒకటి విడుదల కాబోతోంది. అయితే ఇది తలైవా కొత్త సినిమా కాదు.. ఇరవై ఏళ్ల క్రితం వచ్చిన 'బాబా'. రీ రిలీజ్ రూపంలో మరోసారి ప్రేక్షకుల ముందుకొస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరోల సూపర్ హిట్ సినిమాలన్నీ ఇటీవల మళ్లీ విడుదలై భారీ వసూళ్లను రాబడుతోన్న విషయం తెలిసిందే. దీంతో ఈ మూవీని కూడా మరోసారి విడుదల చేయబోతున్నారు. కాకపోతే అప్పట్లో భారీ అంచనాలతో వచ్చిన 'బాబా' డిజాస్టర్‌గా నిలిచింది. అయితే రజినీ స్టైల్ అండ్ స్వాగ్, 'బాబా కౌంట్ స్టార్ట్' అంటూ ఆయన చెప్పిన డైలాగ్స్ అభిమానుల చేత విజిల్స్ వేయించాయి. రెహమాన్ మ్యూజిక్ మరో హైలైట్. అందుకే రీ రిలీజ్‌లో కచ్చితంగా ఆకట్టుకుంటుందనే నమ్మకంతో ఉన్నారు టీమ్. డిసెంబర్ 12న రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. సినిమాను డిజిటల్‌గా క్వాలిటీ పెంచడంతో పాటు రీ ఎడిట్ కూడా చేస్తున్నారు. ఇక ప్రస్తుతం నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో 'జైలర్' చిత్రంలో నటిస్తున్నారు రజినీకాంత్. మరోవైపు లైకా ప్రొడక్షన్స్‌లో మరో రెండు సినిమాలకు కమిట్ అయ్యారు

## బాలయ్య వీరసింహారెడ్డిపై భారీ అంచనాలు

అఖండ' వంటి భారీ విజయం తర్వాత 'వీరసింహా రెడ్డి' సినిమాతో నందమూరి బాలకృష్ణ ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమయ్యాడు. ఇప్పటికే రిలీజైన పోస్టర్లు, గ్లింప్స్ సినిమాపై విపరీతమైన అంచనాలు క్రియేట్ చేశాయి. అవుట్ అండ్ అవుట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'క్రాక్' ఫేం గోపిచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ చివరిదశలో ఉన్న ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ క్రమంలో చిత్రబృందం వరుస అప్‌డేట్‌లను ప్రకటిస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. స్వర మాంత్రికుడు ఎస్.ఎస్ థమన్ ఈ సినిమా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్‌ను ప్రకటించాడు. త్వరలోనే ఫస్ట్ సాంగ్‌ను రిలీజ్ చేస్తున్నట్లు ట్వీట్ చేసాడు. 'అఖండ' మ్యాజిక్ రిపీటవుతుంది అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మైత్రీ మూవీ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలయ్య డ్యూయల్ రోల్‌లో కనిపించనున్నాడు. బాలకృష్ణకు జోడీగా శృతిహాసన్ నటిస్తుంది. కన్నడ యాక్టర్ దునియా విజయ్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమాకు భారీ స్థాయిలో బిజినెస్ జరిగిందని సమాచారం. ప్రీ రిలీజ్ బిజినెస్ ద్వారానే నిర్మాతలకు రూ.140 కోట్ల వరకు వచ్చాయని టాక్.




## మాల్దీవుల్లో రష్మి అందాల ఆరబోత



ముందు సినిమాల్లో ట్రై చేసి ఆ తర్వాత స్మాల్ స్క్రీన్ కి షిఫ్ట్ అయ్యింది అందాల భామ రష్మి గౌతం. జబర్దస్త్ కి పర్మినెంట్ యాంకర్ గా ఫిక్స్ అయిన రష్మి అడపాదడపా సినిమాలు కూడా చేస్తుంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే రష్మి మూగ జీవుల మీద తన ప్రత్యేక ప్రేమ చూపిస్తుంది. వీటితో పాటుగా ఫోటో షూట్స్‌తో కూడా రష్మి హంగామా చేస్తుంది. లేటెస్ట్‌గా రష్మి మాల్దీవ్స్‌లో ఎంజాయ్ చేస్తుంది. అదేంటో అక్కడికి వెళ్లిన ప్రతి భామ ఒంటి మీద బట్టలు నిలబడవనేలా చేస్తుంటారు. లేటెస్ట్ గా యాంకర్ రష్మి కూడా పైన వైట్ షర్ట్ మాత్రమే వేసుకుని కింద ప్యాంట్ లేకుండా ఫ్రీ షో చేస్తుంది. ఇప్పటివరకు రష్మి ఈ రేంజ్ లో ఎప్పుడూ రెచ్చిపోలేదు. మడి కట్టుకు కూర్చుంటే అవకాశాలు ఎలా వస్తాయి. తమలో ఉన్న క్వాలిటీస్ అన్ని బయట పెట్టాల్సిందే. అందుకే భామలంతా ఇలా రెచ్చిపోయి మరి గ్లామర్ షో చేస్తున్నారు. తాజాగా రష్మి కూడా ఆ లిస్ట్ లో చేరింది. తొడల అందాలతో ఫాలోవర్స్ ని మంత్రముగ్ధుల్ని చేస్తుంది అమ్మడు. రష్మి లో సడెన్ గా ఈ మార్పు ఏంటని ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. రీసెంట్ గానే నందు హీరోగా వచ్చిన బొమ్మ బ్లాక్ బస్టర్ సినిమాలో హీరోయిన్ గా నటించిన రష్మి ఛాన్స్ వస్తే ఎలాంటి పాత్రలో అయినా నటించాలని చూస్తుంది. ప్రస్తుతం మాల్దీవ్స్‌లో అమ్మడి రచ్చ ఫాలోవర్స్ ని విశేషంగా ఆకట్టుకుంటోంది. అంతేనా అక్క నువ్విలా రెచ్చిపోతే సుధీర్ బావ ఫీల్ అవుతాడు అంటూ కొందరు సరదా కామెంట్స్ పెడుతున్నారు. ఇంకా కొందరైతే మనకెందుకు రష్మి ఈ ఎక్స్ పోజింగ్ లు.. నువ్వు జబర్దస్త్ యాంకరింగ్ చేసుకో చాలు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైనా రష్మి హాట్ షో సోషల్ మీడియాలో డిస్కషన్స్ కి దారి తీసింది. తప్పకుండా రష్మి ఈ ఫోటోల వల్ల మరింత మైలేజ్ సంపాదిస్తుందని చెప్పొచ్చు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**, RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in